క్లుప్తంగా

ఏజీపీగా సత్యనారాయణ



గొండు

నరసన్నపేట: స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏజీపీగా స్థానిక సీనియర్ న్యాయవాది సత్యనారాయణ గొండు సత్యనారాయణను నియమించారు. ఈ మేరకు లీగల్ అండ్ లెజిస్లేటీవ్ అఫైర్స్, జ్యూడీషియల్ సెక్రటరీ (అమరావతి) జి.సత్యప్రభాకరరావు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తనకు ఆదేశాలు వచ్చాయని సత్యనారాయణ గురువారం తెలిపారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఎల్.ఎన్.పేట: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సీఎఫ్ఎల్ సిబ్బంది సీహెచ్ వెంకటేష్, రామారావు సూచించారు. మండలంలోని మల్లికార్జునపురంలో గురువారం ఆర్బీఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో ఎస్ఎస్టీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన సమాచారం ఎవరికీ తెలియనీయకూడదన్నారు. సైబర్ మోసాలు జరిగినప్పుడు టోల్ ఫ్రీ నంబర్ 1990, రిజర్వ్ బ్యాంకు ఇంటిగ్రేటెడ్ అంబడ్స్ మన్ టోన్ ఫ్రీ నంబర్ 14448లకు సమాచారం ఇవ్వాలన్నారు.

రూ.62 వేల ఆర్థికసాయం



మృతుని భార్యకు ఆర్థికసాయం చేస్తున్న ప్రతినిధులు

నరసన్నపేట: స్థానిక కలివరపుపేటకు చెందిన పేద వైశ్య కుటుంబానికి ఆ వీధిలో ఉన్న దాతలతోపాటు కళింగ వైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో రూ.62 వేలు ఆర్థిక సహాయం చేసినట్లు సంఘం ప్రతినిధి సుధాకర్ గురువారం తెలిపారు. కోరాడ వెంకట శ్యామల గుప్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లు తెలుసుకున్నామన్నారు. కళింగ వైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో దాతల నుంచి వసూలు చేసిన మొత్తాన్ని మృతుని భార్య ప్రేమకు అందించామన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వైఎస్సార్సీపీ నాయకులు

సరుబుజ్జిలి: మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ కప్ పోటీలను వైఎస్సార్సీపీ నాయకులు బొడ్డేపల్లి హరి, అత్తులూరి రవికాంత్, ఇల్లాకుల సూర్య ప్రకాశరావు గురువారం ప్రారంభించారు. పోటీల్లో పాల్గొన్న జట్లను నేతలు పరిచయం చేసుకున్నారు. క్రీడా స్ఫూర్తితో వ్యవహరించాలన్నారు.


తప్పిన పెనుప్రమాదం



బ్యాగ్లపై పడిన పెచ్చులు

పొందూరు: మండలంలోని పొందూరు పంచాయతీ పరిధిలోని ఎరుకులపేటలో ప్రాథమిక పాఠశాలలో పెనుప్రమాదం తప్పింది. మధ్యాహ్న ఇంటర్వెల్ సమయంలో పిల్లలందరూ బయట ఆడుకుంటున్న సమయంలో పాఠశాల పైకప్పు పెచ్చులూడి బ్యాగ్లపై పడింది. హెచ్ఎం రామారావు, విద్యార్థులు, గ్రామస్తులు ఊపిరిపీల్చుకున్నారు.

రిమ్స్కు వెళ్లి పింఛన్ అందజేత



సుశీలకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ రమ

కొత్తూరు: మండలంలోని మెట్టూరు బిట్-1 ఆర్ఆర్ కాలనీకి చెందిన సిరికొండ సుశీల అనారోగ్యంతో శ్రీకాకుళం రిమ్స్లో నెల రోజులుగా వైద్యం పొందుతున్నారు. 60 కిలో మీటర్ల దూరంలో ఉన్న రిమ్స్కు గురువారం గ్రామ వలంటీర్ బడ్డు రమ వెళ్లి సుశీలకు వితంతు పింఛన్ను అందజేశారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం



బూర్జ: సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలకు విశేష స్పందన

బూర్జ: అభివృద్ధి, సంక్షేమమే వైఎస్సార్సీపీ ధ్యేయమని, సీఎం జగన్మోహన్రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. బూర్జ మండల కేంద్రంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వృద్ధులకు పింఛన్లు, పేదలకు రేషన్ కార్డులు, సంక్షేమ ఫలాలు పేదల ముంగిటకు తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా, లేదా అని ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఆయా కుటుంబాలకు చేకూర్చిన లబ్ధికి సంబంధించిన బుక్లెట్లను పంపిణీ చేశారు. ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, రాష్ట్ర ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, స్థానిక సర్పంచ్ ఎ.అనురాధ, వైస్ఎంపీపీలు కరణం కృష్ణ మూర్తినాయుడు, బుడుమూరు సూర్యారావు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు బగాది నారాయణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకట్రావు, వైస్ సర్పంచ్ తొత్తడి కృష్ణ, సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం..

సారవకోట: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం వాంగ్రాయి గ్రామంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ గెల్లంకి వెంకటరావు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. పక్షవాతంతో బాధపడున్నానని, పింఛన్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు గ్రామానికి చెందిన పాగోటి దండాశి కోరారు. దీనిపై సచివాయ సిబ్బందికి సదరన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసి పింఛన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని మోతికవలస ఎర్రన్నాయుడు విన్నవించారు. గ్రామ ప్రధాన వీధిలో ఉన్న మురుగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరగా.. దీనిపై పంచాయతీ కార్యదర్శికి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. వైఎస్సార్సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, వైస్ ఎంపీపీలు గుణుపురం రామారావు, ఎడ్ల అసిరయ్య, సర్పంచ్లు బాడాన కృష్ణారావు, కోరుకొండ శంకరరావు, గద్దిబోయిన గోవిందరావు, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ కొండాల దేవేంద్ర, పార్టీ నాయకులు వెలమల సింహాచలం, గొర్లె ఢిల్లీరావు, పల్లి కృష్ణారావు, కాళ్ల సింహాచలం, రావాడ శ్రీనివాసరావు, గెల్లంకి అనీల్, రగుతు భానుమూర్తి, తహసీల్దార్ ప్రవల్లికాప్రియ, ఈఓపీఆర్డీ ప్రసాద్ పండా, ఏపీఓ సత్యమూర్తి, ఏపీఎం గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

నేడు బెజ్జిలో..

వాంగ్రాయి సచివాలయం పరిధిలోని బెజ్జిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ విశ్వేశ్వరరావు గురువారం తెలిపారు.



సారవకోట: సంక్షేమ పథకాల బుక్లెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

రక్తదానం.. ప్రాణదానం

మెళియాపుట్టి: రక్తదానం ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడుతుందని ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ అన్నారు. గురువారం పెద్దలక్ష్మీపురం గ్రామంలో ఎంపీపీ ఆధ్వర్యంలో రాగోలు జెమ్స్ ఆస్పత్రి వైద్యులు మెగా రక్తదాన, వైద్య శిబిరాలను నిర్వహించారు. ఆమె మామ బైపోతు భాస్కరరావు మొదటి వర్ధంతి సందర్భంగా పలువురికి ఉచితంగా వైద్యం చేయించాలనే ఆలోచనతోనే వైద్య శిబిరాలను నిర్వహించినట్లు తెలిపారు. సుమారు 500 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు, 25 మంది రక్తదానం చేశారన్నారు. పలువులు సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్సీపీ నేతలు రక్తదానం చేశారు. జెమ్స్ వైద్యులు, జెడ్పీటీసీ గూడ ఎండయ్య, పెద్దలక్ష్మీపురం సర్పంచ్ బి.ఉదయ్కుమార్, మండల నాయకుడు పల్లి యోగి తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న శేఖరాపురం సర్పంచ్ గణేష్ ప్రధాన్

'ప్రభుత్వ స్థలం ఉంటే గుర్తించండి'



గ్రామస్తులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

సరుబుజ్జిలి: మతలబుపేట ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన భూమి ఎంతమేరకు ఉన్నదీ ముందుగా గుర్తించి తనకు తెలియజేయాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆర్బీకే తదితర భవనాలు నిర్మించినట్లు వచ్చిన ఫిర్యాదుల మేరకు గురువారం సంబంధిత ప్రదేశాన్ని కలెక్టర్ సందర్శించారు. ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్మించిన వాటికి ప్రహరీ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్బీకేతోపాటు ఇతర భవనాలు వేరొక చోట నిర్మించేందుకు అవకాశం ఉందా అని అడిగారు. గోనెపాడు గ్రామంలో ప్రభుత్వ స్థలం ఉందని తెలపడంతో ప్రతిపాదనలు పంపించాలన్నారు. ప్రస్తుతానికి కోర్టులో కేసు నడుస్తున్నందున తీర్పు ప్రకారం తదుపరి వ్యవహరిస్తామన్నారు. పరిశీలనలో ఎంపీడీఓ మురళీ మోహన్కుమార్, తహసీల్దార్ రమేష్కుమార్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

- ఎంపీపీ తమ్మినేని శారదమ్మ

ఆమదాలవలస రూరల్: గ్రామాలు అభివృద్ధి బాటలో పయనించాలంటే అందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని, తగిన విధంగా బడ్జెట్ రూపొందించాలని ఎంపీపీ తమ్మినేని శారదమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ ఎం.రేణుక బడ్జెట్లో సవరణ, అంచనాలను వివరించగా సభ్యులంతా ఆమోదం తెలిపారు. మండల పరిషత్కు ప్రభుత్వం నుంచి విడుదలైన నిధులన్నీ ప్రాదేశకాలకు సమానంగా పంపిణీ చేసి అభివృద్ధి పనులు ముమ్మరం చేస్తామన్నారు. జల్ జీవన్ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయిను ఏర్పాటు చేస్తామన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ తమ్మినేని శారదమ్మ

రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామాల్లో ఉపాధి నిధులతో సీసీ రోడ్లు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, వైస్ ఎంపీపీలు మానుకొండ ధనలక్ష్మి, సోమరాజు జగన్నాథం, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జగనన్న పాలన చరిత్రాత్మకం



మాట్లాడుతున్న రామారావు, త్రినాథులు

ఎల్.ఎన్.పేట: ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్రెడ్డి అధికారం చేపట్టిన తరువాత పరిపాలనాపరంగా చరిత్రాత్మకమైన విప్లవాన్ని సాధించారని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, జెడ్పీటీసీ సభ్యుడు కిలారి త్రినాథులు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్లో గురువారం విలేకరులతో మాట్లాడారు. మూడున్నరేళ్ల జగన్ పాలనలో సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందజేశారని గుర్తుచేశారు. గ్రామ సచివాలయ పరిపాలన, గ్రామ వలంటీరు వ్యవస్థ ఎంతో కీలకమైనదని కొనియాడారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ భరోసా పింఛన్లు రూ.2,750లకు పెంచటం జరిగిందన్నారు. సీఎం జగన్కు పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని తెలుగుదేశం పార్టీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లోనూ తెదేపా నాయకులకు ప్రజలు మరో సారి బుద్ధి చెప్పాలన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, బలగ గోవిందరావు, తలసముద్రం శోభన్బాబు, ఎర్ర జనార్దన తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు పట్టించుకోరా?

- గ్రామ సభలో ప్రజాప్రతినిధులు, నాయకుల ఆవేదన

మెళియాపుట్టి: మండల కేంద్రంలో జగనన్న ఇళ్ల నిర్మాణాలకు కేటాయించిన స్థలాలను ఆక్రమించుకుని విక్రయిస్తున్నా.. అధికారులు పట్టించుకోవడంలేదని వైఎస్సార్సీపీ నాయకుడు ఎన్.విజయ్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో కార్యదర్శి లక్ష్మణరేఖ అధ్యక్షతన నిర్వహిచిన గ్రామ సభలో పలు విషయాలపై చర్చించారు. వీఆర్వో పట్నాయక్ మాట్లాడుతున్న సమయంలో ఆక్రమణల విషయమై వైఎస్సార్సీపీ నాయకులు ఆర్.వాసు, పి.జయమునిరావు, విజయ్ రెడ్డి ప్రశ్నించారు. మెళియాపుట్టి నుంచి టిక్కలికి వెళ్లే రహదారిలో ప్రభుత్వ భూములు ఆక్రమించి లక్షల రూపాయలకు విక్రయిన్నారని, అదేచోట భవన నిర్మాణాలు సైతం జరుగుతున్నా కానరాని పరిస్థితి మెళియాపుట్టిలో ఉందన్నారు. అక్కడ ఇదివరకే రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన సూచిక కూడా కనబడటంలేదన్నారు. ఎస్టీ వీధికి చెందిన ఓ వ్యక్తి ప్రభుత్వ బోరుకు మోటారు బిగించి కేవలం తన ఇంటికే నీటిని వాడుకుంటున్నా పట్టించుకునే వారేలేరన్నారు. పైసమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సచివాలయ సిబ్బంది వివరించారు. సచివాలయంలో 536 సేవలను అందిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపసర్పంచ్ భానోజీ రావు, వార్డు సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జయమునిరావు

క్రీడలతో మానసిక ఉల్లాసం

పాతపట్నం: సంక్రాంతి సందర్భంగా పాతపట్నం మండలంలోని లాభర గ్రామంలో ధర్మాన శ్రీను మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ను పాతపట్నం ఎస్ఐ కామేశ్వరరావు గురువారం ప్రారంభించారు. డివిజన్ స్థాయిలో 40 జట్లు పాల్గొంటున్న ఈ పోటీలను ఈ నెల 16వ తేదీ వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ప్రథమ బహుమతిగా రూ.30 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.20వేలతోపాటు కప్ అందజేయటం జరుగుతుందన్నారు. తొలిరోజు లాబర-బిమ్మిక జట్లు తలపడ్డాయి. బిమ్మిక విజయం సాధించింది. బొమ్మిక క్రీడాకారుడు చంటికి మ్యాన్ ఆఫ్ ఆది మ్యాచ్ను ఎస్ఐ అందజేశారు. ఎంపీపీ దొర సావిత్రమ్మ, సర్పంచ్ గార కాంతారావు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు కె.ఛత్రపతి, దొర్రై పార్వతీశం, రాము, జె.సురేష్, జె.షన్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీ అందజేస్తున్న ఎస్ఐ కామేశ్వరావు

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు



గాయపడిన శ్యామల

పాతపట్నం: మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న జాతీయ రహదారిపై గురువారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళకు తలపై తీవ్ర గాయమైంది. పాతపట్నం మేజర్ పంచాయతీ శివశంకర్ కాలనీ ఐదో వీధికి చెందిన ఎర్ర శ్యామల రోడ్డుపై పడి ఉంది. ఆటుగా వెళ్తున్న సిరిపురం యువసేన సభ్యులు ఆమెను గుర్తించి 108లో పాతపట్నం సామాజిక ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్కు రిఫర్ చేశారు. గుర్తుతెలియని వాహనం ఢీకొనటంతో ఈ ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

నేటి నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

సరుబుజ్జిలి: పురుషోత్తపురం గ్రామంలో పైడి ఆటోమోటివ్ అధినేత పైడి రమేష్నాయుడు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు శుక్రవారం నుంచి నిర్వహించనున్నారు. ఈ మేరకు నిర్వాహకులు పి.రామ్మోహన్రావు, సాయిమణికంఠ, శ్రీను, శివాజీ, అప్పలనాయుడు, లక్ష్మణరావు గురువారం తెలిపారు. 24 ఏళ్లో లోపు ఉన్నవారు మాత్రమే పోటీల్లో పాల్గొనాలన్నారు. ప్రథమ స్థానం సాధించిన జట్టుకు రూ.10వేలు, ద్వితీయ స్థానం రూ.7వేలు, తృతీయ స్థానం రూ.4వేలు ప్రైజ్మనీ ఉంటుందన్నారు.

చంద్రబాబుపై కేసు నమోదు చేయాలి

- వైఎస్సార్సీపీ నాయకులు చింతాడ రవికుమార్



ఆమదాలవలస: టీడీపీ అధినేత చంద్రబాబుపై హత్యానేరం కేసు నమోదు చేయాలని వైఎస్సార్సీపీ నాయకుడు చింతాడ రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో పోలీసులను కోరారు. చంద్రబాబు ఇరుకు సందుల్లో సభలు, సమావేశాలు నిర్వహించి అమాయకులైన పేద ప్రజల చావులకు కారణమయ్యారన్నారు. అందుకు గుంటూరు, కందుకూరు సంఘటనలే నిదర్శనమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబర్-1 విడుదల చేస్తే దానిపై అనుచితంగా మాట్లాడడం చంద్రబాబుకు తగదన్నారు. 11 మంది చావుకు కారణమైన చంద్రబాబును పవన్ కల్యాణ్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రి ఉన్నప్పుడు గోదావరి పుష్కరాల్లో జరిగిన తొక్కిసలాటలో 23 మంది మృత్యువాతపడ్డారని, దానికి ఆయనే బాధ్యత వహించాలన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు



బూర్జ: పింఛన్లు పంపిణీ చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



సారవకోట: లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- అర్హులందరికీ పింఛన్లు మంజూరు
- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ప్రజాప్రతినిధులు

బూర్జ: రాష్ట్రంలో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే నాయకుడు సీఎం వై.ఎస్ జగన్మోహన్రెడ్డి అని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలానికి సంబంధించి బూర్జ గ్రామంలో గురువారం 170 మందికి నూతనంగా పెంచిన జగనన్న పింఛన్ కానుకలను స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో స్పీకర్ అందజేశారు. సీఎం జగన్ చిత్రపటానికి పింఛన్దారులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. అనంతరం జగనన్న పింఛన్ పథకం పోస్టర్ను విడుదల చేశారు. రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మి నేని చిరంజీవి నాగ్, ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



ఆమదాలవలస రూరల్: పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ వాణీసీతారాం

సారవకోట: మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలానికి కొత్తగా మంజూరైన 199 పింఛన్లను నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. డీఎల్డీఓ అలువేలు మంగమ్మ, తహసీల్దార్ ప్రవల్లికాప్రియ, ఎంపీడీఓ విశ్వేశ్వరరావు, వైస్ ఎంపీపీల గుణుపురం రామారావు, ఎడ్ల అసిరయ్య, సర్పంచ్లు పల్లి శ్రీహరి, కోరుకొండ శంకరబాబు, సాగిపల్లి దండాశి, వైఎస్సార్సీపీ నాయకులు పల్లి కృష్ణారావు, కొండాల దేవేంద్రరావు, వెలమల సింహాచలం పాల్గొన్నారు.

నరసన్నపేట: మండలం బొరిగివలసలో సర్పంచ్ పొన్నాన ప్రసాద్ పింఛన్లు పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నాన దాలినాయుడు, పంచాయతీ కార్యదర్శి జీవరత్నం, మాజీ సర్పంచ్ పొన్నాన తవిటి రాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు: మండలంలోని పారాపురంలో సర్పంచ్ కుంచాల రత్నాలు, ఎంపీటీసీ సభ్యుడు వనము లక్ష్మీనారాయణ, గ్రామ సచివాలయ కన్వీనర్లు పింఛన్లు పంపిణీ చేశారు. సీఎం జగన్ చిత్రపటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నందకుమార్ కలిసి క్షీరాభిషేకం చేశారు.

జలుమూరు: మర్రివలసలో నూతనంగా మంజూరైన పింఛన్లను ఎంపీపీ వాన గోపి పంపిణీ చేశారు.

ఆమదాలవలస రూరల్: మండలంలో తొగరాం గ్రామ సచివాలయంలో లబ్ధిదారులకు పింఛన్లను సర్పంచ్ తమ్మినేని వాణీసీతారాం పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



నరసన్నపేట: పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ ప్రసాద్



కొత్తూరు: సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న సర్పంచ్, వైఎస్సార్సీపీ నాయకులు



జలుమూరు: లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ గోపి

సంక్షిప్తంగా..

నేడు స్పీకర్ పర్యటన

సరుబుజ్జిలి/పొందూరు: సరుబుజ్జిలి, పొందూరు మండలాల్లో శుక్రవారం శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం పర్యటిస్తున్నట్లు స్పీకర్ క్యాంప్ కార్యాలయం నుంచి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. సరుబుజ్జిలి మండలం కొండ్రగూడలో ఉదయం 9 గంటలకు అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన, 10 గంటలకు సరుబుజ్జిలిలో పింఛన్లు పంపిణీ చేస్తారని వెల్లడించారు. అలాగే పొందూరు మండల పరిషత్ కార్యాయలంలో పెన్షన్ల పంపిణీ చేయనున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జలుమూరు: చల్లవానిపేట విద్యుత్ సబ్స్టేషన్లో శుక్రవారం మరమ్మతులు చేపట్టనున్నట్లు టెక్కలి ఈఈ ఎ.రాజశేఖర్, జలుమూరు విద్యుత్ ఏఈ వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం రెండు గంటలవరకు సబ్స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ ఉండదన్నారు.

ఆమదాలవలస రూరల్: మండలంలో బెలమాం, లొద్దలపేట, నెల్లిమెట్ట గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ మరమ్మతులు, చెట్లు కొమ్మల తొలగింపే పనులు చేస్తామన్నారు.

పొందూరు మండలంలో..

పొందూరు: మండలంలోని పలుచోట్ల 11 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్శాఖ ఈఈ భయ్యన్నాయుడు గురువారం తెలిపారు. గోరింట, తుంగపేట, లైదాం, దళ్లవలస, పిల్లలవలస, ధర్మపురం, పెనుబర్తి, మొదలవలస, బొడ్డేపల్లి గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

సరుబుజ్జిలి: అందరూ కలిసికట్టుగా పనిచేస్తే గ్రామాభివృద్ధి సాధ్యపడుతుందని షళంత్రి సర్పంచ్ బత్తిని వరలక్ష్మి తెలిపారు. గురువారం గ్రామ సచివాలయం ఆవరణలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల విషయంలో ప్రజలు, వార్డు సభ్యులు కలిసి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి దివ్య, వైఎస్సార్సీపీ నాయకులు పున్నపురెడ్డి తవిటినాయుడు, అదపాక గౌరినాయుడు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆమదాలవలస రూరల్: మండలంలోని తొగరాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డి.రామారావు గురువారం తెలిపారు. గణిత శాస్త్రం, రాజనీతిశాస్త్రం, వాణిజ్యశాస్త్రం సబ్జెక్టుల పోస్టులు ఖాళీ ఉన్నాయన్నారు. పీజీలో 55 శాతం ఉత్తీర్ణత కలిగి నెట్, ఏపీసెట్, పీహెచ్డీ అర్హతలు కలిగిన వారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. దరఖాస్తులను కళాశాల కార్యాలయానికి ఈ నెల 7వ తేదీలోగా రెండు జతల జిరాక్స్లు అందజేయాలన్నారు. ఈ నెల 9వ తేదీన ఉదయం 9 గంటలకు కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు 94905 44914 నంబర్ను సంప్రదించాలన్నారు.

అభివృద్ధి పనుల గుర్తింపుపై చర్చ

కొత్తూరు: మండలంలోని గూనభద్ర గ్రామ పంచాయతీలో సర్పంచ్ కెల్లేపల్లి వాణి అధ్యక్షతన గురువారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామానికి అవసరమైన రోడ్లు, కాలువ నిర్మాణాలతోపాటు పలు రకాల అభివృద్ధి పనులు చేసేందుకు గుర్తించడంపై చర్చించారు. పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు

హిరమండలం: అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసిందని వైఎస్సార్సీపీ మండల సీనియర్ నాయకుడు మీసాల వెంకట రామకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో పెన్షన్ పరిస్థితి, ఇప్పటి పరిస్థితిని ఒక సారి ఆలోచించాలన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన లబ్ధిదారుడుకి పింఛన్ అందుతుందన్నారు.